# కాళాపహాడ్, లేక "సంఘబలి"

జయంతి వెంకటకృష్ణరావు గారు

౧

మొగలుల దాడి దౌర్జన్యముల నలిగి నామమాత్రావశిష్టమైయున్న పఠాను సామ్రాజ్యమున స్వతంత్రత గన్న సీమలలో వంగదేశమే మొదటిది. పృథ్వీరాజును గెలిచి మహమ్మదుఘూరీ యేనాడు ఢిల్లీలో మహమ్మదీయపాలనకుబునాదివైచెనో, ఆనాడే భక్తియారుఖిల్జీయను ఘూరీబానిస యొకడు బంగాళము నాక్రమించి దానిని కూడ తురకల యేలుబడికి దెచ్చెను. కాని, యానాటి నుండి పఠాన్‌సామ్రాజ్య మంతమగునాటివరకు నీవంగ భూమి పేరునకుమాత్రమె సామంతసీమగ నుండి, సర్వస్వతంత్రమై విరాజిల్లుచుం డెడిదని చెప్పవచ్చును. పఠాను పాదుషాల ఏలుబడి సీమలో నొక మారుమూల నుండి వారి దాడులకెల్ల వేళల గురియగుచు, నీపుడమియేలికలు నిజస్వాతంత్ర్యేచ్ఛను అంతఃకలహముల పెంపొందజేయదగు మతద్వేషాది అసహనచర్యలకు నెట్టుకొనక, పాలితప్రజల సమదృష్టి నాదరించుచు మన్నించుచుండిరి. ఈ తురక ప్రభువుల కొలువున పరమఛాందసులగు హైందవులు కూడ నున్నతోద్యోగముల జేయుచు ఖ్యాతిగడించుచుండిరి. అట్టి మహోత్కృష్టపదవులలో నొక్కటగు సర్వసేనాధిపత్యమునసె మన కథానాయకుని తండ్రి నయనచంద్రరాయలు తన జీవితమును గడపెను.

నేటి రాజసాహి జిల్లాలోని బిరాజయా యను గ్రామమున నయనచంద్రుడు జగదానందరాయడను శివభక్తుని కడుపునబుట్టి, భక్తిశ్రద్ధల బెరిగి పేర్వడసిలక్నావతి లేక గౌరునాబరగు నాటిరాజధాని పాలకుడగు సులైమానుని కొల్వున ప్రవేశించెను. అతడు తన బుద్ధిచాతుర్యములచే నాప్రభువు ననుగ్రహమునకు బాత్రుడై, సర్వసేనాధిపతియై, యకాలమృత్యువాత బడినంతనె యెల్లర మనంబులకు వెలితి గలిగించినవాడయ్యె. అతని నిర్యాణకాలమునకు కాలచంద్రుడు బాలుడై యుండెను. "రాజు" అను ముద్దుపేర తలిదండ్రుల లాలనకు పాత్రుడైన యీచిన్నికందు కాలచంద్రుడే తలిదండ్రుల యేక సంతానము. అన్నెము పున్నె మెరుంగక, తనకు గలిగిన మహాపదినైన గ్రహింపదగు జ్ఞానము లేకయున్న యీబాలునితల్లితోగూడ మాతామహుడు తన యింటికి గొంపోయెను.

నానాటికి పెరిగి పెద్దయగుచు గాలచంద్రుడు తాతగారింటనె విద్యలనెల్ల నేర్చి సరివారల మెప్పు వడయుచుండెను. పరమవైష్ణవుడును, భక్తుడునగు తాత క్రమశిక్షను "రాజు" దైవారాధన విధులు నేర్చి సంస్కృత మెరుగకుండినను, పూజార్హశ్లోకమంత్రోచ్చారణ లల వరచుకొనియెను. మాతృభాషయగు బంగాళీయును, రాజభాషయగు పెర్షియనును చదువను, వ్రాయను నేర్చుకొనెను. అట్టితండ్రికొడుకు సాము గరిడీల నారితేరి మెప్పొందెనని వేరే వ్రాయనేల? పల్లెటూరి పంతులయొడిని పాఠములనేర్చిన నేర్పరి, పంచాంగము జూచి గ్రహతారల గమనికలు గుణించి తత్ఫలము జెప్పగలిగెనని యెరుకపరచ వలయునా? స్ఫురద్రూపియు, సుశిక్షితుడును, ధీశాలియు, ఆజానుబాహుండును, ఔదార్యశీలుడునగు కాలచంద్రుడు సహపాఠులలోన జుక్కల మధ్య చంద్రునట్లే చూపట్టెనట. అట్టి దిన దిన ప్రవర్ధమానుని అల్లునిగ జేసుకొనుటే మహాభాగ్యమని తలచి రాధామోహనుడను ఆపురమందలి సంపన్నగృహస్థు డొకడు తన కుమార్తెల నిర్వుర నిచ్చి కాలచంద్రునకు వివాహము జేసెను. "రాజు" మరిరెండేండ్లు తాతగారింటనే భార్యలతోగూడ నుండి, తదుపరి ఒక్కరిపై నింక నాధారపడియుంట భావ్యము కాదని తలచి తల్లితోగూడ లక్నావతియందలి నిజగృహమున కేగెను. సుల్తాన్ సులైమాన్ కాలచంద్రు నుచితరీతి మన్నించి, తనకొలువున జేర్చుకొనెను. "పాప మీనాటికి రాయలింట దీపముబెట్టు గౌరవము నిలబెట్టు దగువాడు కలిగె" నని నల్వురనుకొనమరల వీలయ్యెను.

నిర్భాగ్యుడగు కాలచంద్రుని దెట్టివ్రాతయో కాని, యామాత్రపుసిరియు, శాంతియుగూడ నాపాపపువిధికి

కనుకట్టినట్టయ్యె. నిత్యకర్మనిరతుడగు నా యువకుడు కొల్వుకూటమును వీడి యేనాడును ద్విజార్హ కర్మల జేయ మరువకుండెను. అతడు కాల్యకృత్యముల దీర్చుకొని గంగాస్నాన మొనరించుకొని, శుచియై, రాజప్రాసాదపరి సరమార్గమున వచ్చుచుండ నొకనాడు రాజకుమారియగు "దలాల్ బీబి" కంటబడెను. అవివాహితయు, నవయౌవన విలాసవతియునగు నారాకొమరిత యతనిగాంచి మోహపర వశయై, తనదాసీజనములనుండి యతని వృత్తాంత మెరిగి, నిజే చ్ఛను తలిదండ్రులు గ్రహించునట్లు చేసెను. సులయిమా నదివిని కాలచంద్రుని పిలిపించి తనకల్లుని గమ్మని చెప్పెను కాని పరమనైష్ఠికుడగు "రాజు"న కిట్టి సంబంధము నచ్చ టెట్లు? నయమునను, భయమునను కూడ నాద్విజుని మొగ్గింప వీలు గానక సులైమా నలిగి తనయాజ్ఞ నిట్లు ధిక్కరించు కాలచంద్రుని కొరతనేయ నాజ్ఞాపించెను. ఆ బాల్య పరిచితాచార విరుద్ధమగు కార్యమున కొడంబడుటకన్న ప్రాణము లర్పించుట యెక్కువ కాదని తలంచి నిశ్చింతగ రాజాజ్ఞ శిరసావహించి కాలచంద్రు డారాత్రి చెర కేగి మరునాడుసురు లుడుగ నుండెను. దలాల్ దా నలచిన వాడింతటిధీరు డని విని, యట్టి మహామహునితో నాకొ రతనె తానుకూడ సమసిన ధన్యనగుదునని భావించి మరు నాడుదయముననె వధ్యభూమికి దానును బోయి తన నిశ్చయమును దలారులకు దెలిపెను. రాజకుమారి యద్వి తీయలావణ్యము, ననివార్యప్రేమమును, త్యాగసౌశీల్య మును గాంచి కాలచంద్రుని మనసు కరగి, యామెను పరిణయమాడ నొప్పుకొనెను. సుల్తాను ఆనందమునకు మేర లేకుండెను. తాను మహమ్మదీయ మతమును స్వీక రింపకయే కాలచంద్రుడు దలాల్ కుమారి పాణిని గ్రహిం చెను. కాని తురకబిడ్డను బెండ్లాడిన యాయువకు నెవ్వ రును దరిజేరనీయకుండిరి. రాజాగ్రహమునకు బాత్రుడై వధ్యసీమకేగునాడు రహస్యమునసైన కంట తడివెట్టిన వ్యక్తులే నే డాతని నవరాని మాటలాడి, పడరాని పాట్ల బెట్ట మొదలిడిరి. సంఘదూరుడై నెలిబెట్టబడిన కాలచంద్రునికి రాజానుగ్రహ ముండియు జీవయాత్ర గడపుట దుర్భరమయ్యెను. "ఓశమ్మ, ఓశక్క" యను అమ్మలక్కల గుసగుసలకు, కుమిలి కుళ్లెడు తల్లి కన్నీటి కాల్వలకు తాళలేక, కాలచంద్రుడు నియమితప్రాయ శ్చిత్తములకు లొంగియు, వలయు నన్నివిధులకు తలయొ గ్గియు, సంఘాదరణపాత్రుడు కాలేకపోయెను. ఏకీనినిసం ఘము తన్ననుగ్రహించుమార్గము గానక దీనబంధుడగు జగ న్నాథుడే శరణ్యమని యెంచి అతడు పూరీక్షేత్రమునకేగి, యట నాదేవు నారాధింప దలంచెను. అచటి పూజా రులు కులకళంకితుడని యాతని నటనుండి వెడలగొరిమి, నాడు ప్రఖ్యాత హిందూ సార్వభౌముడని వన్నెకె క్కిన ముకుందదేవ గజపతి పండితసభామధ్యమున నీకు దగురీతి సహాయము దొరకునని తెల్పిరి.

ఆద్విజుడు కటకపురిని సార్వభౌమదర్శనభాగ్య మబ్బని కారణమున హతాశుడై, వానికై హుగ్లీతీర మున కేగి, యచ్చటను తిరస్కృతుడయ్యెను. భగ్న మనోరథుడగు కాలచంద్రున కింకేదియు దోపక పట్టరా నంత కోపమువచ్చి, తన్నింతగా వేధించుసంఘమును, దాని పూజలందుకొనువేల్పులను రూపుమాపికసిదీర్చుకొన వలయు ననెడికోర్కె పుట్టి అతడు అందులకు తగు యత్నము సేయసమకట్టెను. నందులు పరిభవింప కసిదీ ర్చుకొన నాడు చాణక్యుడు ప్రతినపట్టినయట్లు నేడు కాలచంద్రుడును హైందవసంఘ విధ్వంసమునకు దృఢసం కల్పు డయ్యెను.

## 3

బలాధికార సమన్వితుండును, కోరి కూతు నిచ్చి యుచితరీతి గౌరవించినవాడును, తనకేలికయు నగు సుల్తాను సులయిమాను ఇప్పట్ల నీక్రోధమయహృదయు నకు ఏకమాత్రశరణ్యముగ గన్పట్టెను. అంతేకాదు. కసిదీర్చుకొని తన పరితప్త హృదయానలమును జల్లా ర్చుకొనుటకు స్వమతదూరుడగు సుల్తాన్ ఎల్లవిధముల దగిన వాడని యతనికి తోచెను. ద్వేషపూరితమానసమున కాయేలికమత మెంతయు రుచించెను. రాజ్యమేలు రాకొమరిత కేమత మంతగా ప్రేమాంజలిగ త్యాగబుద్ధి బుట్టించెనో, యేమతమర్యాదను సామంతులును, సామా న్యులునుగూడ నంతగా కలసిమెలసి యుండుటకు వీల య్యెనో, ఏమతావలంబులలో నొకని యాధిక్యము నిం

కొకని యుదాసీనతయు తన కేమాత్రము గానరాకుం డెనో అట్టి ముసల్మానుమతమే కాలచంద్రున కప్పట్టున పరమావలంబనీయముగ దోచె.

అప్పటి స్థితిని సంశయించుటకును, వేరొండురీతి వర్తించుటకును కాలచంద్రునికి సమయమా? లక్నావతికి చేరినంతనె యాదృఢసంకల్పుడు రాచనగరు కేగి తన నిశ్చితాభిప్రాయమును సుల్తానున కెరింగించెను. సులయిమాన్ అల్లునిలోనిమార్పు గని పరమానందభరితుడయ్యెను. స్వమతమున నుచితరీతిని జేరిన జామాతకు అతడు వలయు సైన్యసహాయము నిచ్చి, విజయుడై రా నాశీర్వదించి, అతనిని ఉత్కళాక్రమణమున కంపెను. అల్లునికోర్కె జెల్లించుటయు, ప్రఖ్యాతశత్రుదేశము నాక్రమించుటయు దలవనితలంపుగ లభింప నెవ్వడు మురియకుండును?

## ౪

గంగాతీరమున స్వీయనామాంకిత ఘట్టనిర్మాణ నియుక్తుడై యుత్కళసామ్రాజ్యనేతి శ్రీముకుంద దేవ గజపతి ప్రమత్తుడుగ నుండెను. గంగాగోదావరీ మధ్యస్థమగు తనరాజ్యమును నిజపరాక్రమమున నెంతయు విస్తరింపజేసి శత్రుభీకరుడనుఖ్యాతిగడించిన యాహిందూప్రభువు, మొగలు సైమూరుదాడిని నలిగియున్న యుత్తర సీమలనుండి యిట్లురుములేని పిడుగు అనతికాలముననె తనపై బడునని యెట్లు దలంచియుండును? పటిమ చెడి పఠానుసామ్రాజ్యము భగ్నమగుటచే సామంతసీమలు నిజస్వతంత్రతాస్థాపనకు గృషిసలుపుచు నొండొంటితో గలహించుచుండ, నవి తన్ను బోలిన బలవంతునితో గయ్యమునకు కాలుదువ్వునని యాతడు కలనైన నూహింపలేదు. కాని తన రాజ్యసీమనె సంఘనిరాదరణ మనువేడిమిని నావిర్భవించిన యొకద్విజవిద్వేషమేఘము, హుగ్లీనదీ తటమునందలి తన విడిదిలోని పండితమాన్యుల తిరస్కరణమున చెదరిపోయియు 'గౌడ' రాజాదరణను బలయుతమై యొక్కుమ్మడి తిరిగి క్రిందికి దిగి తనను, దనరాజ్యమునుకూడ ముంచియెత్తి తుడుచుకొని పోవునని ఆతడు కల గనుటెట్లు?

రాజులేనికటకపురిరాణిచే నెన్నియోదినములు కాపాడబడియు, తుదకు కాలచంద్రునికి కరగతమయ్యెను. కసితప్ప అన్య మెరుంగని యాకరకుమానిసి విధి విరామము లేక గజపతుల రాచనగరును పీనుగులపెంటగ జేసి విడిచెను. అనాయాసముగ నింతటి జయము గలిగెననెడు సంతసమున నాతురకసైనికు లుత్సాహపూరితులై రాజ్యమెల్ల కొల్లగొట్టుచు విజృంభించిరి. తా బడిన చిత్తసంక్షోభమున మొరడువారిన కాలచంద్రుని హృదయమున దయాదాక్షిణ్యముల కెచ్చోటను దావు లేకుండెను. వయోలింగభేదముల బాటింపకయె చేజిక్కిన యాహిందూసామ్రాజ్య ప్రజనెల్ల నాసేనాధిపుడును, సైనికులును కత్తుల కెరజేసివైచిరి. పంటభూముల పెంటకుప్పలుగ జేసివైచిరి. కలకలలాడు జనపదముల మలమలమాడుమంటల బెట్టివైచిరి. వేయేల? తైమూరుదోపిడివెనుక పాంచాలమైన కొంత విశ్రాంతి నొందెగానికాలచంద్రుని దాడి తరువాత నుత్కళము మరి యుసురుకొనలేదందురు. ఆతనిచర్యల జూచినవా రెవ్వరును కాలచంద్రుని "కాళాపహాడ్" అని తప్ప వేరొండుపేర బిలిచి యెరుంగరట! సాధారణముగ ఘోరకృత్యములకు వెనుదీయని ఆతని సైనికులే యొక్కొక్కతరి ఆతని సంహారకార్యమును జూచి నిశ్చేష్టులై యిట్టిఘోరములకు వెనుదీయని యీతడును మానవుడేనా? యని సంశయించుచుండిరి.

కటకపురితోడ శ్రీ జగన్నాథుని యాలయమును, కోణార్కమును, భువనేశ్వరుని కోవెలయు మొదలుగాగల ఎన్నియో దివ్యక్షేత్రములు కాళాపహాడుకసి కాహుతియయ్యెను. మహాక్షేత్రముల యర్చకులే యాతని కోపానలమున కింధనము లైరి. క్షేత్రనేతల యాలయములే యాతని ద్వేషాగ్నిని వధ్యమందిరములుగ మారె! అనేకపురుషాంతరములనుండి పూజలందెడి మహాసాలగ్రామములె యాతని మూత్రవిసర్జన పాత్రను మురుగవలసివచ్చె. ఏమని వ్రాయను! చూలింతయావు కడుపు కోసి యాచర్మముతో మూయబడిన యాతని రణభేరి మ్రోత విని, భయమున శ్రీజగన్నాథుడే పర్వులిడి వచ్చి యాతగడజమీందారిలో ఉన్న మధురాగ్రామములో దలదాచుకొనెనని చెప్పుదురు. నేటికిని ఈమధురలో

నున్న దేవళమున మూడుశూన్యాసనములకు శ్రీజగన్నాథమునందుబోలె భోగరాగాదులు జరుపుదురు. కాళాపహాడ్ పోయినదాక అట విడిసియుండి పిమ్మట నామూర్తులు పూరీ వేంచేసినవని చెప్పుదురు.

ఆనాటి తల్లులు తమపిల్లలను కాళాపహాడ్ కిచ్చెదమని చెప్పి నిద్రపుచ్చెడివారట! ఎంతటి ధీరులును ఆపేరు వినినంతనె గడగడ వణకుచు తలదాచుకొన నేయడవులకైన పరువెత్తిపోయెడివారట! ఆపేరుపెట్టుకొని ఎంతయో కాలము దుర్మార్గులు తమదౌర్జన్యములనెల్ల నిర్భీతిని అడ్డులేక జరిపిరట.

ఇట్లు వీరవిహార మొనరించుచు దనసీమ నెల్ల ధ్వంస మొనరించుచున్న కాళాపహాడు నెదుర్కొని ముకుంద దేవుడును రణనిహతుడయ్యె. ఇప్పటి కాదేశాక్రమణము పూర్తియయ్యెనని తలచి 'గౌడ' సేనాని గృహోన్ముఖు డయ్యెను. త్రోవపాడుగునను నీహిందూమత ధూమకేతువున కేదియు బచ్చగనుంట నచ్చినది కాదు. కాని, చిన్నతనమున దన్ను దెచ్చి మాతామహుడు పెంచి పెద్దచేసిన యాపల్లెలోమాత్ర మాతని సంహారకార్యమునకు ఒక యాటంకము వచ్చెను. తా నన్యమతావలంబు డైపోయిననా డతని తల్లిని, భార్యలను మొదటి మామగారగు రాధామోహనుడు గొనివచ్చి తనయింట బెంచుచుండెను.

నే డాతని విధ్వంసవాంఛ కాగ్రామమున నంత రాయము గలిగించిన దతనిమాతృమూర్తియే. కొమరుని రుద్రమూర్తిని గని శోకావిలమానసయై కన్నీరు మున్నీరుగా నేడ్చుచు, నెదురుపడు తల్లిని గనినంతనె కాళాపహాడు స్తంభించిపోయెను. చేష్టలుడిగిన యాతనిరాతిగుండె నింక నెట్టి సరళత్వ ముండెనో కాని, వేడినిట్టూర్పు విడిచి, 'రాజు' ఆపల్లెపై నేరును చేయిజేసికొనవద్దని కఠినముగా జెప్పి తిన్నగా లక్నావతికి మరలెను.

యుద్ధపుబడిలిక వదలినపిదప మాట్లాడవచ్చునని సులైమాన్ అల్లుని విశ్రాంతికి భంగము గావింపలేదు. కాళాపహాడు విశ్రాంతి యెట్టిదోకాని, అహర్నిశము లాహారనిద్రలనైన తిన్నగ గానక, అనతికాలమునకె యాతడు తూర్పుననున్న హిందూరాజ్యములగు అస్సాము (కామరూపము) మొదలగు వాటిపై దాడివెడల సుల్తాను వనుజ్ఞ వేడెను. ఎంత బ్రతిమాలినను వినవోల్లని కాళాపహాడునకు కాదనజేరక, సుల్తాను తన సమ్మతి నిచ్చెను.

నాడు సైమూరుచే విధ్వంస మొనరింపబడగా మిగిలియున్న పఠానుసామ్రాజ్యమును బలాలు లోడీయను నాత డేలుచు నెల్లైన మరల గోల్పోయిన ప్రతిష్ఠ నార్జింపభగీరథయత్నములజేయుచుండెను మాళవ, ఘూర్జరములతోపాటు జానుపుర; బంగాళములుకూడ స్వతంత్రసీమలై యుండుటంజేసియు, దనకు రావలసినకప్పములు రాకుండుటంజేసియు, బాదుషా సమీపమున నున్న జానుపురపాలకుని లొంగదీయ యత్నించు చుండెను. జానుపుర పాలకుడగు బరబక్షా డిల్లీదాడుల నెదిరించుచు గాచుకొనుచుండెను. కాశీ, ప్రయాగ, అయోధ్య మొదలగు ప్రఖ్యాత హిందూక్షేత్రము లెన్నియో గల జానుపురరాజ్య మొప్పటికైన హిందూమత విద్వేషియు, అప్రతిహత శౌర్యరాశియు నగు కాళాపహాడుని కంటబడక తప్పదని బరబక్షా గ్రహించెను. ఆవల డిల్లీకి తోడుగ నీవల లక్నావతియు దనపై గత్తికట్టిన మనుష్యకష్టమని యాతడు తలచెను. కాన నతడు యుక్తియుక్తముగ కాళాపహాడునకు డిల్లీ సార్వభౌముడు తన చేతగానితనమున ముసల్మాన్ద్వేషులగు హిందువులకు నెంతయు ననుకూలుడుగ నుండెనినయు, నట్టివాని దండించి యర్హుడగు వాని డిల్లీ సామ్రాజ్యసింహాసీతినభిషేకించుటధర్మమనియు, ముసల్మానుల గౌరవప్రతిష్ఠల గాపాడుట తన యట్టి ధీరునకు దగినపనియనియు కబురంపెను! బరబక్షాయాహ్వానము నాలకించి కాళాపహాడు జాన్పురమునకు బయనమయ్యెను.

ఈసమాచార మెరిగి బలాల్ లోడీ, కాళాపహాడును జాన్పుర మేగి బరబక్షాను ఎట్లయిన కలియకుండజేసి, త్రోవ గాచి వానిని డిల్లీకి దోడ్కొనిరా నిపుణుడగు తన మంత్రి సయ్యదనువానికి వేయిసైనికుల నిచ్చి

పంపెను. చతురమతియగు సయ్యదు నదీతీరమున కాళాపహాడు రాకకై వేచి, యాతడు వచ్చు పడవలు జాన్పుర ప్రాంతము చేరకుండగనె సమీపించి తానె బరబక్షా పంపిన దూతనని తెలిపి, కాళాపహాడునకు రహస్యముగ "డిల్లీ సేన లసరిఖ్యాకములుగ వచ్చి త్రోవగాచి యున్న వనియెరిగి, బరబక్ మిమ్ము పదిమంది సైనికులతోడ నాపడవల విడిచి నాటుబాట పల్లకిలో రమ్మనుమని వేడబంపె" నని చెప్పెను. కాళాపహాడున కింతటివెరపొందవలసిన యవసర మంతగ గానరాకున్నను, బరబక్షాకోర్కె నేల తీర్పరాదని అతనికి తోచెను. కాని యాడుదానివలె నతడు పల్లకినెక్కిపోవుటకు సమ్మతింపక నమ్మినబంట్లు పదిమందితోడ నశ్వారూఢుడై సయ్యదు ననుసరించెను. ఆతనికిగాని, యాతని 'గౌడ'యోధులకు గాని యామంత్రి గొంపోయెడి త్రోవయే తెలియదయ్యెను. మైత్రి వాంఛించు బలాలులోడీ చేయు సన్మానములవలనను, అతనిమంత్రి సంభాషణముల వలనను ఈవంగసేనానికి పఠానుల ద్రోహము గ్రహింప నిసుమంతయు వీలు కలుగదయ్యె. సయ్యదు చేయు సవ్యల సంతృప్తుడైన కాళాపహాడు డిల్లీ జేరి నిజ మెరిగినపిమ్మట బాదుషా చేసిన ద్రోహమున కతని నిందింప సాహసింపకుండెను. సామ్రాజ్యనేతయగు లోడీయు కాళాపహాడునకు నిందింప నవకాశ మీయక, ప్రఖ్యాతయశస్కుడగు నాతనిం దనకొమరిత వలచియున్న కారణమున నిట్లు మోసగించితిననియు, క్షమించి మన్నించ వలయుననియు జెప్ప నాతడు మారుమాటాడలేకుండెను.

పెండ్లికుమారుడై సమ్రాట్టుమున్నవల నందుచు మనుగుడుపు లారగించుచు గూర్చుండుటకు కాళాపహాడునకు మనము నిలుచుటెట్లు? తన్నంతగ పరాభవించిన హిందూసంఘ మింక నంతగ మిగిలి ప్రబలుచుండ నా క్రోధమూర్తి మానసమునకు శాంతి చేకూరు టెట్లు?

కాళాపహాడునకు విశ్రాంతిగోన వాంఛ గలిగినను, జాన్పుర విధ్వంసవాంఛను తన కొమార్తె నాతనికిచ్చి పెండ్లి చేసిన బల్లాల్లోడీ మిన్నకుండు టెట్లు? జాన్పురపాలకా దరణమున హాయిగనున్న హిందూమహాక్షేత్రములపై కాళాపహాడుని దృష్టి మరల్చుటకు డిల్లీ రాజ్యాంగవేత్తల కంత కష్ట మనిపింపలేదు. సామ్రాజ్య సేనావాహిని కధినేతయై సార్వభౌముని జామాత మరణ దనమారణ క్రియలకు మొదలిడెను. ఉత్కళ సంహారమూర్తి కామరూపాదిసీమల వైభవము మట్టిలో కలిపిన పదాఘాతమున నార్యావర్తమున గల హిందూజాతి కెల్ల నంత్యకాల మాసన్నమైనటుల తోచెను. తా నొకటి దలపదైవ మొకటి చేసెనే యని విలపించుచు బరబక్షా యుద్ధభూమిని ప్రాణము లర్పించెను. గయ, ప్రయాగ, అయోధ్య మొదలుగాగల ప్రఖ్యాతపావనభూముల దగుల బెట్టి కాళాపహాడు కాశీ కేగెను. అట నాతని సైనికులు విచ్చలవిడి చెలరేగి ఆబాలగోపాల మెల్లర మానప్రాణముల గొనజొచ్చిరి. కాళాపహాడు అటగల దివ్యాలయములనేకముల జొచ్చి, లోని విగ్రహములనెల్ల ధ్వంసమొనరించి, తుట్టతుదకు విశ్వేశ్వరు నాలయమున జొర నుంకించెను. కాని యాయాలయద్వారము చెంగటి కేగుసరికి నొక స్త్రీ వ్యక్తి "ఆకులకశంకు డేడీ? ఆకులపాంసను డేడీ?" యని గద్దించుచు, చండతాడిత భుజంగంబువోలె రొజుచు రివ్వున నచ్చి యాతని వామహస్తముబట్టి నిలువబెట్టి, వలయు నంతగ దిట్టి, "నన్ను గుర్తించితివే? ఏనాడు నాయన్న కడుపు చెరుప బుట్టితివో యానాడే యింతటి చండాలుడ వౌదువని యెరింగిన, అల్లారుముద్దుగ బెంచి లాలించిన నా యీచేతులనె నీ యసువుల గొనియుందును. కూన గండైనది. కులపద్రీపకుడవని యెంచి పెంచిననీవు కులకళంకుడవైతి వేమిరా? నీతండ్రితో బుట్టి హతభాగినినై శ్రీవిశ్వేశ్వరు సేవించుచు నీరీతి గాలము గడపనెంచిన నన్నీ దివ్యక్షేత్రమునగూడ పడియుండనీక, నీరాకాసిమూకలు పరిభవింప గంగగర్భము జొచ్చి యాత్మహత్య జేసుకొన జూడవచ్చిన ప్రతాపవంతుడవు: ఇకనైన సంతసించు! కూతుల నిచ్చి నీచే నిచ్చ వచ్చిన దాస్యము జేయించుకొని యింట గూర్చుండి గనియు మామలకు ఇకబోయి నీప్రతాపవిశేషములు నచ్చజెప్పు. తురకబూబుల సాంగత్యమునకై మాతాపితరుల మతమర్యాదలను మంటబెట్టిన మానహీనుని మహమ్మదీయస్వర్గమైన నెట్లు చేరరానిచ్చు ననుకొనుచుంటివి? పొమ్ము! పాపీ! పొమ్ము!!" అనుచు, నిశ్చేష్టుడై స్తంభించి యట్టె

చూచుచున్న కాళాపహాడును వదలి వడివడిబోయి గంగా నదీగర్భమున జొచ్చెను. అప్పటికి నా సేనాధిపుడు తేరుకొనలేదు. ఆవిశ్వేశ్వరాలయద్వారసన్నిధిని కొయ్యబొమ్మవలె నిలిచి నిలిచి, తన్నట్లు మందలించి పోయిన రోషాయతనేత్రజాడనే చూచిచూచి, యేరును వెరచి తన్ను చేరరాని కారణమున గొంతవడికి దనకు దాసె తెప్పిరిల్లి, కాళాపహాడు మారుమాటాడకుండ దన విడిదిగుడారమున కేగి తెర వైచుకొనెను.

౬

మరునాడుదయమున సేవకు డెట్టుకేలకు సాహసించి గుడారములోని కేగ, కాళాపహాడు మరిగాన, ఖాడయ్యె; ఏమయ్యెనో ఆకాలమూర్తికే యెరుక! లోడీరాకుమారి గర్భమున గలిగిన ఘాతిమాతప్ప వేరెట్టి సంతానమును బడయకయె కాళాపహాడు అంతర్ధానమయ్యెను. సమ్రాట్టుని రాజనీతియొ, కాశీదేవాలయార్చకుల నైపుణ్యమో, లేక మేనత్తమందలింపువేడిమియొ, యాతని కథావశేషుని జేసెను.

---

# పారిజాతము

చిర్రావూరు కామేశ్వరరావు గారు

తరుణశాఖాగ్రమునఁజక్కఁదనము లొలుకు
పరమసుకుమార నాట్యసుందరివి నీవు
పారిజాతమా! సౌందర్యభాగ్య మెల్లఁ
జూఱఁగొంటివి, నినువంటిచోద్య మేది?

వలపు ప్రసరించి వెన్నెలతళుకునందుఁ
గలికితన మొల్కు నీ సోయగము నుతింపఁ
బలుకు నేరుపు నా కలవడఁగ లేదు:—
భరతశాస్త్రము నీ కేరు గఱపినారు?

పరమనిశ్శబ్దసంగీత వరము నీ కె
వఁడు ప్రసాదించె?—ఎంతటి భాగ్యవతివి!
మలయమారుత వీచిక లొలయునపుడు
తెల్లనవ్వులమో మటు ద్రిప్పి, చంద్ర
కాంతిలో డాఁగి యిసుమంత గానఁబడవు!
నీవు తెచ్చిన దివ్యసందేశ మేమి?
అవధి లేదె, మనోహరమైన నీవి
లాస విన్యాస యుత మృదుహాసమునకు?—

బేల! ఈ పరమానందలీల లెల్ల
అంతరించిపోవు నని నీయాత్మ కెఱుక
లేదె?—తెల్లవాఱినయంత లెక్క లేని
చక్కఁదనములు ధూళిధూసరితము లగు!

---